ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి



ఖరీఫ్‌కు సన్నద్ధం

ముమ్మరంగా దుక్కి పనులు

- 1.85 లక్షల ఎకరాల్లో పంటల సాగుకు అవకాశం
- అరకొరగా వరి విత్తనాలు



ఖరీఫ్ దుక్కు పనులు చేపడుతున్న రైతులు

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో ఖరీఫ్ సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. అక్కడక్కడా తేలికపాటి చినుకులు పడుతుండడంతో దుక్కులు పూర్తి చేస్తున్నారు. నీటి తడులున్న ప్రాంతాల్లో ఇప్పటికే దుక్కి పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది జిల్లాలో 24 మండలాల్లో ఖరీఫ్ సీజన్‌లో సుమారు 1.85 లక్షల ఎకరాల్లో సాగుకు అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. జిల్లాలో అత్యధికంగా 1.32 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయనున్నారు. రెండో స్థానంలో చెరకు 19,029 ఎకరాల్లో సాగు చేయనున్నారు. సజ్జలు 2,250 ఎకరాలు, మొక్కజొన్న 200 ఎకరాలు, కందులు 375 ఎకరాలు, పెసర 625 ఎకరాలు, మినుములు 625 ఎకరాలు, వేరుశనగ 250 ఎకరాలు, నువ్వులు 2,125 ఎకరాలు, పత్తి 375 ఎకరాల్లో సాగు జరుగుతుందని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు.

పూర్తి స్థాయిలో రాని వరి విత్తనాలు

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి సాగుకు 22,367 క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరమని వ్యవసాయాధికారులు ప్రతిపాదించారు. అయితే జిల్లాకు పూర్తి స్థాయిలో విత్తనాలు చేరలేదు. అన్ని మండలాలకు 11,250 క్వింటాళ్ల వరి విత్తనాలు ఇప్పటికే చేరాయి. ఆర్‌జీఎల్ 2537 రకం వరి విత్తనాలు 8,700 క్వింటాళ్లు అవసరం కాగా ఇప్పటి వరకు 7,796 క్వింటాళ్లు మాత్రమే జిల్లాకు వచ్చాయి. అదేవిధంగా ఆర్‌జీఎల్ 2537 (టీఎల్-4800) రకం వరి విత్తనాలు 4,800 క్వింటాళ్లు అవసరం కాగా ఒక్క క్వింటా కూడా రాలేదు. బీపీటీ 3291 రకం 1,092 క్వింటాళ్లు రావాల్సి ఉండగా 305 క్వింటాళ్లు, బీపీటీ 5204 రకం 2,268 క్వింటాళ్లకు 1,250 క్వింటాళ్లు మాత్రమే వచ్చాయి. వీటితో పాటు ఎంటీయూ 1061, 1064, 1121, 1224, 1318, 7029 రకం విత్తనాలు అరకొరగానే వచ్చాయి. ఎన్ఎల్ఆర్ 34449 రకం వరి విత్తనాలు 17 క్వింటాళ్లకు ఒక్క క్వింటా కూడా రాలేదు. ఆర్ఎన్ఆర్ 14048 రకం వరి విత్తనాలు 48 క్వింటాళ్లు రావాల్సి ఉంటే 18 క్వింటాళ్లు మాత్రమే వచ్చాయి. ఇంకా జిల్లాలో దుక్కి పనులు మాత్రమే జరుగుతున్నందున వీటిని మండలాల్లో రైతులకు సర్దుబాటు చేస్తున్నారు. మిగిలిన నిల్వలు రాగానే మండలాలకు పంపుతామని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

పల్లాకు కీలక పదవి?

- రాష్ట్ర టీడీపీ అధ్యక్ష పదవికి ఆయన పేరును పరిశీలిస్తున్నట్టు సమాచారం
- అచ్చెన్నాయుడు స్థానంలో నియామకం
- అమరావతి నుంచి పిలుపు



- వార్త లోపలి పేజీల్లో..



అనిత.. అరుదైన ఘనత

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుంచి హోం మంత్రి పదవి దక్కించుకున్న తొలి నేతగా రికార్డు

- విపత్తుల నిర్వహణ శాఖ కూడా కేటాయింపు
- సర్వత్రా హర్షం

అనకాపల్లి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): పాయకరావుపేట శాసనసభ్యురాలు వంగలపూడి అనితకు రాష్ట్ర మంత్రివర్గంలో కీలక శాఖ లభించింది. ఆమెకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హోం, విపత్తుల నిర్వహణ శాఖ కేటాయించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుంచి హోం మంత్రిత్వ శాఖ దక్కించుకున్న తొలి వ్యక్తిగా ఆమె అరుదైన గుర్తింపుపొందారు. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన ఎంతోమంది మంత్రులుగా పనిచేశారు. అయితే హోం మంత్రిగా పనిచేసే అవకాశం మాత్రం ఎవరికీ లభించలేదు.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పాడేరు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన మత్స్యరాస మణికుమారి గిరిజన సంక్షేమ శాఖా మంత్రిగా పనిచేశారు. అలాగే సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు రోడ్లు, భవనాలు, అటవీ, పంచాయతీరాజ్ శాఖల మంత్రిగా పనిచేశారు. అదేవిధంగా మరో టీడీపీ సీనియర్ నేత దాడి వీరభద్రరావు సమాచార శాఖా మంత్రిగా పనిచేశారు. మాడుగుల నియోజకవర్గానికి చెందిన రెడ్డి సత్యనారాయణ పశు సంవర్థక శాఖా మంత్రిగా, బండారు సత్యనారాయణమూర్తి మునిసిపల్ మంత్రిగా, ప్రస్తుత భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మానవ వనరుల మంత్రిగా పనిచేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చోడవరం ప్రాంతానికి చెందిన బలిరెడ్డి సత్యారావు నీటిపారుదల శాఖా మంత్రిగా, అనకాపల్లి చెందిన కొణతాల రామకృష్ణ వాణిజ్య పన్నుల శాఖా మంత్రిగా, పాడేరుకు చెందిన మత్స్యరాస బాలరాజు ప్రింటింగ్, స్టేషనరీ శాఖా మంత్రిగా, పసుపులేటి బాలరాజు గిరిజన సంక్షేమ శాఖా మంత్రులుగా పనిచేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పర్యాటక శాఖా మంత్రిగా, మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా, గుడివాడ అమర్‌నాథ్ పరిశ్రమలు, ఐటీ శాఖా మంత్రిగా పనిచేశారు. గతంలో చూస్తే...1967-1977లో భీమిలి నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికైన పీవీజీ రాజు విద్యాశాఖా మంత్రిగా, 1992లో పెందుర్తి ఎమ్మెల్యేగా ఎన్నికైన గుడివాడ గురునాథరావు సాంకేతిక శాఖా మంత్రిగా పనిచేశారు. 1983లో భీమిలి నుంచి టీడీపీ తరపున గెలిచిన పూసపాటి ఆనందగజపతిరాజు విద్యా మంత్రిగా పనిచేశారు. 1989లో భీమిలి నుంచి టీడీపీ అభ్యర్థిగా గెలిచిన ఆర్ఎస్‌డీపీ అప్పలనరసింహరాజు అబ్కారీ శాఖా మంత్రిగా పనిచేశారు. అయితే మొట్ట మొదటిసారి జిల్లాకు హోం మంత్రి పదవి లభించింది.

విషయ పరిజ్ఞానం...

వంగలపూడి అనిత ఉపాధ్యాయినిగా పనిచేస్తూ రాజకీయాల్లోకి వచ్చారు. 2014 ఎన్నికల్లో పాయకరావుపేట నుంచి తొలిసారి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో పోటీ చేసి ఓటమి చవిచూసిన ఆమె... ఈసారి పాయకరావుపేట నుంచి పోటీ చేసి భారీ మెజారిటీతో విజయం సాధించారు. రెండు రోజుల క్రితం కొలువుతీరిన కొత్త ప్రభుత్వంలో మంత్రిగా స్థానం దక్కించుకున్నారు. ఉపాధ్యాయినిగా పనిచేయడం ఆమెకు కలిసొచ్చింది. సామాజిక, రాజకీయ అంశాలపై ఆమెకు చక్కటి అవగాహన ఉంది. విషయ పరిజ్ఞానంతో సూటిగా మాట్లాడగలరు. తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న ఆమెను గత వైసీపీ ప్రభుత్వం ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టాలని యత్నించినా వెనక్కి తగ్గలేదు. ధైర్యంతో ముందడుగు వేశారు. వైసీపీ అరాచకాలు, పాలనాపరమైన వైఫల్యాలను గట్టిగా నిలదీశారు. ఎస్సీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమెపై వైసీపీ ప్రభుత్వం అప్పట్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి భయపెట్టే ప్రయత్నం చేసింది. అయినా ఆమె ఏమాత్రం వెనుకడుగు వేయలేదు. అనిత పోరాట పటిమను గుర్తించిన టీడీపీ అధిష్ఠానం మంత్రివర్గంలో హోం మంత్రిగా బాధ్యతలు అప్పగించిందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.



పాయకరావుపేటలో సంబరాలు జరుపుకుంటున్న కూటమి నేతలు, కార్యకర్తలు

నేడు జిల్లాకు రాక

పాయకరావుపేటలో విజయోత్సవ ర్యాలీ

- నక్కపల్లి ఉపమాక వేంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్న హోం మంత్రి

నక్కపల్లి/పాయకరావుపేట, జూన్ 14 : రాష్ట్ర హోం మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా వంగలపూడి అనిత పాయకరావుపేట నియోజకవర్గానికి శనివారం రానున్నారు. ఒకవైపు అధికారులు, మరోవైపు టీడీపీ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం సాయంత్రం 3 గంటలకు పాయకరావుపేట వస్తున్న అనిత పట్టణంలో పాండురంగస్వామిని దర్శించుకుంటారు. అనంతరం విజయోత్సవ ర్యాలీలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు నక్కపల్లి మండలం ఉపమాక వేంకటేశ్వరస్వామిని ఆమె దర్శించుకుంటారు. ఇప్పటికే పాయకరావుపేట పట్టణంలో మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా మండలంలో అనేక ప్రాంతాల్లో కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మంత్రిని సత్కరించేందుకు గజమాలలు సిద్ధం చేశారు. ఆదివారం నక్కపల్లిలోని తన నివాసంలో హోం మంత్రి అందుబాటులో ఉంటారని తెలిసింది.



కుండపోత

జిల్లాలో భారీ వర్షం

- ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- తాళ్లపాలెం-నర్సీపట్నం రోడ్డులో విరిగిన చెట్టు
- రెండు గంటల పాటు నిలిచిన ట్రాఫిక్
- పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం
- వ్యవసాయ పనులకు మేలంటున్న రైతులు

చోడవరం పట్టణంలో వర్షం

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

అనకాపల్లి జిల్లాలో శుక్రవారం సాయంత్రం కుండపోతగా వర్షం కురిసింది. సాయంత్రం 3 గంటల నుంచి గంట పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడింది. జిల్లాలో చోడవరం, రావికమతం, కశింకోట, రోలుగుంట, చీడికాడ, మాడుగుల, మాకవరపాలెం, నర్సీపట్నం, ఎలమంచిలి మండలాల్లో వర్షం కురిసింది. కశింకోట మండలంలో ఈదురుగాలులకు తాళ్లపాలెం ప్రధాన కూడలిలో ఉన్న భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో తాళ్లపాలెం-నర్సీపట్నం వెళ్లే ప్రధాన రోడ్డులో సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు రాకపోకలకు అంతరాయం వాటిల్లింది. అధికారులు చెట్లు తొలగించడంతో సాయంత్రం ఆరు గంటల తర్వాత రాకపోకలు ప్రారంభమయ్యాయి. వెదురుపర్తి, బయ్యవరం గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. మాకవరపాలెం మండలం దుంగలవానిపాలెం సెంటరు వద్ద భారీ వృక్షం, విద్యుత్ స్తంభం విరిగిపడింది. నర్సీపట్నంలోని రామారావుపేటలో కారుపై చెట్టుపడి వెనుక భాగం ధ్వంసమైంది. ఎలమంచిలి పట్టణంలోని రంగావారి వీధిలో రోడ్డుపై చెట్టు నేలకూలింది. దీంతో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అల్లాడుతున్న జనానికి ఈ వర్షం ఊరటనిచ్చింది. ఈ వర్షం వ్యవసాయ పనులకు ఉపయోగకరమని రైతులు పేర్కొంటున్నారు. చెరకు దవ్వలు, సరుగుడు నాట్లుకు మేలని వారంటున్నారు.



తాళ్లపాలెం - నర్సీపట్నం ప్రధాన రోడ్డులో నేలకొరిగిన భారీ వృక్షం







సంతకాలపై సంబరాలు

▸▸ నాలుగు నియోజకవర్గాల్లో కేకలు కట్‌చేసి, స్వీట్లు పంచిపెట్టిన కూటమి శ్రేణులు ▸▸ చంద్రబాబుతోనే జనరంజక పాలనన్న నేతలు

సబ్బవరం, జూన్ 14 : రాష్ట్రంలో జనరంజక పాలన కూటమి ప్రభుత్వానికే సాధ్యమని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే, పెందుర్తి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జీ అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఐదు కీలక హామీల అమలు ఫైలుపై సంతకాలు చేయడం పట్ల కూటమి నేతలు శుక్రవారం ఇక్కడి ఎన్టీఆర్ కూడలిలో సంబరాలు జరుపుకున్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి, సబ్బవరం, పరవాడ కూటమి నాయకులు గొర్లి రామునాయుడు, కర్రి నర్సింగరావు, పైల జగన్నాథరావు, బర్నికాన బాబూరావు, ఎం.మహాలక్ష్మినాయుడు, ఇందలి రమణ, వియ్యపు చిన్నా, గండి ముత్యాలనాయుడు, కొటాన అప్పారావు, బంతికోళ్ల పద్మ పాల్గొన్నారు.

ఇది శుభపరిణామం : కొణతాల

కొత్తూరు: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు చర్యలు తీసుకోవడం శుభ పరిణామమని అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పేదల కోసం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఐదు హామీలు అమలు చేస్తూ చంద్రబాబు సంతకాలు చేయడం చారిత్రాత్మక నిర్ణయంగా వివరించారు.

ఇప్పటికీ జగన్‌లో మార్పు రాలేదు : బుద్ద

తుమ్మపాల : ఎన్నికల్లో వైసీపీకి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చినప్పటికీ జగన్‌రెడ్డిలో ఏ మాత్రం మార్పు కనిపించడం లేదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. చంద్రబాబు సీఎంగా తొలి ఐదు హామీలపై సంతకం చేశారన్నారు.



ఒకరికి ఒకరు కేక్ తినిపించుకుంటున్న పంచకర్ల రమేష్, గండి బాబ్జీ

నాయకులు కోట్ని రామకృష్ణ, కుప్పిలి జగన్మోహన్, బోడి వెంకటరావు, గుడాల సత్యనారాయణ పాల్గొన్నారు.

మాట నెలబెట్టుకున్న చంద్రబాబు : పీలా

కొత్తూరు : గత ఐదేళ్ళ పాలనలో వైసీపీ ప్రభుత్వం అన్యాయంగా తొలగించిన పింఛన్లు అన్నింటినీ పునరుద్ధరిస్తామని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఇక్కడి రింగురోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఐదు అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి సంతకం చేశారన్నారు. నాయకులు గోపి, శ్రీనివాసరావు, సత్యనారాయణ, కొండబాబు, గోవింద, జోగినాయుడు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిజమైన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు : దాడి

అనకాపల్లి టౌన్ : ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో నిజమైన ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. శుక్రవారం ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల ఆస్తులను రాష్ట్ర వ్యాప్తంగా కబ్జా చేయాలనే దురేద్దేశంతో జగన్ ప్రవేశపెట్టిన భూ యాజమాన్య చట్టాన్ని చంద్రబాబు రద్దు చేశారన్నారు. చంద్రబాబు ఒకేసారి 16,347 ఉపాధ్యాయ ఉద్యోగులను నియమించడానికి మెగా డీఎస్సీ ప్రకటించడం నిరుద్యోగులకు వరమన్నారు.

ఎలమంచిలి : ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చంద్రబాబు ఐదు కీలక హామీల ఫైళ్లపై సంతకాలు చేయడంతో ఎలమంచిలిలో టీడీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావుకు నాయకులు గొర్లె నానాజీ, కరణం రవి తదితరులంతా స్వీట్లు తినిపించారు. నాయకులు బొద్దపు శ్రీను, గొర్లె బాబూరావు, రమణబాబులు పాల్గొన్నారు.

పాయకరావుపేట : రాష్ట్రంలో అన్నివర్గాల అభివృద్ధే నూతన ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఐదు హామీ పత్రాలపై సంతకం చేయడంపై సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీనుతోపాటు నాయకులు యాళ్ళ వరహాలబాబు, బొంది కాశీవిశ్వనాథం, కంకిపాటి వెంకటేశ్వరరావు, నారాయణరావు పాల్గొన్నారు.

రాంబిల్లి : ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు సీఎంగా అధికారం చేపట్టిన వెంటనే చంద్రబాబు ఐదు హామీల ఫైళ్లపై సంతకం చేయడం పట్ల టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కశిరెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో కృష్ణపాలెంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు, బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : టీడీపీ పాలనలో రాష్ట్రానికి మంచిరోజులు వచ్చినట్టేనని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్దం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చి వాగ్దానం మేరకు సీఎం పదవి చేపట్టగానే చంద్రబాబునాయుడు ఐదు హామీల పత్రాలపై సంతకాలు చేసిన నేపథ్యంలో మండలంలోని వెంకటాపురంలో శుక్రవారం సంబరాలు జరపుకున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మపాల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కర్రి సూర్యనారాయణ, నాయకులు మరిశా త్రిమూర్తులు, ముప్పిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల : ఎన్నికల్లో ఇచ్చిన ఐదు ప్రధాన హామీ పత్రాలపై సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే చంద్రబాబు సంతకం చేయడంపై టీడీపీ నాయకులు ఇక్కడ సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు జానకి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు జనార్ధన్, పెల్ల లింగంనాయుడు, తిరుమలరావు, శంకర్, బాబ్జి, కోటి, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ కార్యాలయంలో...

అనకాపల్లి టౌన్ : ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుపై బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులు సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పీలాను న్యాయవాదులు సత్కరించి, స్వీట్లు తినిపించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంజేవీఎస్ కుమార్, టీడీపీ నాయకుడు మాదంశెట్టి నీలబాబు, జనసేన నాయకుడు దూలం గోపి, బీజేపీ నాయకుడు శ్రీను, న్యాయవాదులు దుర్గారావు, రోజా, రమణయ్య, సాయిరాం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంచకర్ల జన్మదిన వేడుకలు



పంచకర్ల ప్రసాద్‌కు కేక్ తినిపిస్తున్న మాజీ ఎంపీపీలు జగన్నాథరావు, అప్పలనాయుడు

పరవాడ, జూన్ 14 : మండల కేంద్రం పరవాడలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద గురువారం రాత్రి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు అధికసంఖ్యలో హాజరయ్యారు. జనసేన మండల ఇన్‌చార్జి పంచకర్ల ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని బర్త్ డే కేకును కట్ చేశారు. మాజీ ఎంపీపీలు పైలా జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు, సర్పంచ్‌లు సిరపురపు అప్పలనాయుడు, బొద్దపు శ్రీనివాసకాసులు, మోటూరు సన్యాసినాయుడు, ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగిడి రామగోవిందరావు, టీడీపీ మండల అధ్యక్షుడు వియ్యపు చిన్న, మాజీ సర్పంచ్‌లు బొండా తాతారావు, రాయవరపు దేముడు, జనసేన నాయకులు దుల్ల రామునాయుడు, పెద్దిశెట్టి సత్యారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ వేడుకను పురస్కరించుకుని తానాం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు వర్రి పరదేశినాయుడు ఆధ్వర్యంలో భరిణికంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

అక్కిరెడ్డిపాలెం పాఠశాల డీఈవో సందర్శన

కొత్తూరు, జూన్ 14 : అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా శాఖాధికారిణి వెంకటలక్ష్మమ్మ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా తారక రామాకాలనీలో జరుగుతున్న గదుల నిర్మాణాన్ని పరిశీలించారు.

అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. మానిటరింగ్ అధికారి వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం బాపునాయుడు పాల్గొన్నారు.

CLASSIFIEDS

ASTROLOGY

★ శ్రీ సౌందర్య జ్యోతిష్యాలయం. 8 సంలుగా స్థిరంగా ఉన్నారు. స్త్రీ / పు ప్రేమ పెళ్ళి, వ్యాపారం, గ్రహదోష, వశీకరణ, ఎటువంటి సమస్యలకైనా 21 రోజులలో పరిష్కారం. SR మాల్ ప్రక్కన, కొత్త గాజువాక. సంప్ర: 7702201190

AJV_183392

CHANGE OF NAME

★ I, PAKALAPATI MADHAVI (Old Name), W/o. Pakalapati Srinuvasu Babu, resident of MIG-II-38, MVP Colony, Sector-2, Visakhapatnam. Change my name from PAKALAPATI MADHAVI (Old Name) to KOLUKULURI MADHAVI (New Name). Hence forth I am being called as KOLUKULURI MADHAVI (New Name), W/o. Pakalapati Srinuvasu Babu for all purposes.

AJV_192953

CHANGE OF NAME

★ I, SOFIYA BEGUM (Old Name), W/o. Mohammed Rehmani, resident of 13-1038, Mustafa Colony, Arilova, Visakhapatnam. Change my name from SOFIYA BEGUM (Old Name) to SUFIA BEGUM (New Name). Hence forth I am being called as SUFIA BEGUM (New Name), W/o. Mohammed Rehmani for all purposes.

AJV_192954

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact : 9963231176 9966165093





కుండపోత

కశింకోట/ఎలమంచిలి/కోటవురట్ల, జూన్ 14 : వాతావరణంలో మార్పుల కారణంగా శుక్రవారం పలు మండలాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో


కోటవురట్లలో రోడ్డుపై వర్షపు నీరు

భారీ వర్షం కురిసింది. దీంతో ఎక్కడికక్కడ చెట్లు నేలకూలాయి. ఉదయం నుంచి కాస్త మబ్బుగా ఉన్నప్పటికీ సాయంత్రం ఇక్కసారిగా ఆకాశం మేఘావృతమై గాలులతో కుండపోతగా వర్షం పడింది. గాలులకు కశింకోట మండలం తాళ్లపాలెం ప్రధాన కూడలిలో ఉన్న భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో తాళ్లపాలెం - నర్సీపట్నం వెళ్ళే ప్రధాన రోడ్డులో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కశింకోట ఈఈ రామకృష్ణ, సీఐ వినోద్ బాబు ఆధ్వ ర్యంలో చెట్టును తొలగించి ఇరు వైపులా రాకపోకలకు అంతరాయం లేకుండా సరి చేశారు. వెదురుపర్తిలో ఉన్న అంజనేయస్వామి గుడి వద్ద గల వీధిలో రెండు విద్యుత్ స్తంభాలు, కొబ్బరి చెట్టు నేలకూలాయి. అలాగే, ఎలమంచిలి పట్టణంతో పాటు పరిసరాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులకు పలుచోట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. పట్టణంలోని రంగావారి వీధిలో రోడ్డుపై చెట్టు నేలకూలింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైంది. దీంతో మునిసిపల్, విద్యుత్ అధికారులు యుద్ధప్రాతిపదికన చెట్టును తొలగించారు. అదేవిధంగా, కోటవురట్ల మండలంలో భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో పడడంతో లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయింది. గాలుల కారణంగా సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం

అనకాపల్లి రూరల్, జూన్ 14 : మునగపాక పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన రామశేషు కుటుంబానికి శుక్రవారం తోటి హోంగార్డులు ఆర్థిక సహాయం అందజేశారు. ఒక రోజు వేతనం రూ.3,84,820 చెక్కును జిల్లా ఎస్పీ మురళీకృష్ణ చేతుల మీదుగా మృతుని భార్య ఉమాకు అందజేశారు.

సమాజాభివృద్ధికి పాటుపడదాం'

అచ్యుతాపురం, జూన్ 14 : ఇంట్లోనే కులం అని, ఇంటి బయట మనమంతా బంధువులం, హిందువులం అని సమరసత సేవా ఫౌండేషన్ ఖండ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు. మండలంలోని తంతడి, గండివానిపాలెంలలో శుక్రవారం ధర్మ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కులదైవాన్ని పూజించి, గురువులను గౌరవిస్తూ సమాజ శ్రేయస్సుకు అంతా పాటుపడదామన్నారు. ఈ కార్యక్రమంలో చోడపల్లి సత్యం, చెల్లుబోయిన దేవుడు, ఉమ్మిడి గంగమ్మ, ధనలక్ష్మి, లోకనాథ్ అప్పారావు పాల్గొన్నారు.

రక్తదాతల దినోత్సవం

అనకాపల్లి టౌన్, జూన్ 14 : పట్టణంలో వేర్వేరు చోట్ల శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహించారు. సర్వేజన ఐక్యవేదిక వ్యవస్థాపక చైర్మన్ కోరిబిల్లి పరమేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రైవేటు హోటల్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం జరిగింది. 53 మంది యువకులు రక్తదానం చేశారు. ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో బాలాజీ, ట్రాఫిక్ సీఐ పి.పైడపునాయుడు, ప్రముఖ గైనిక్ వైద్యులు విజయలక్ష్మి దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మధు, రాజు, లాలం కన్నాజీ, రేబాక మధు తదితరులు పాల్గొన్నారు. జార్జిక్లబ్ ఆవరణలో రెడ్‌క్రాస్ సొసైటీ సంస్థ అనకాపల్లి చైర్మన్ డాక్టర్ జి. రామ్మూర్తి ఆధ్వర్యంలో రక్తదాతల దినోత్సవంజరిగింది. రెడ్‌క్రాస్ సొసైటీ అనకాపల్లి ఉపాధ్యక్షులు హిమజా, కో-ఆర్డినేటర్ ఎస్.కోటేశ్వరరావు, వైద్యులు సం గీత్, కనకదుర్గ, జార్జిక్లబ్ అధ్యక్షులు బీఎస్ఎంకే జోగినాయుడు, కార్యదర్శి బుద్ద కాశీ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు 8లో

త్వరలో మండలాల వారీగా సమావేశాలు : ఎమ్మెల్యే బండారు



పింఛన్‌దారుడికి మిఠాయి తినిపిస్తున్న ఎమ్మెల్యే బండారు, పైలా ప్రసాదరావు

దేవరాపల్లి, జూన్ 14 : త్వరలోనే అన్ని మండలాల నేతలు, కార్యకర్తలకు కలుస్తానని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తెలిపారు. శుక్రవారం స్థానిక రైవాడ అతిథిగృహ ఆవరణలో కార్యకర్తలు, ముఖ్య నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదు ఫైళ్లపై సంతకాలు చేయడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని ఎంత ప్రగతిపథంలో నడపనున్నారో చెప్పకనే చెప్పారని ప్రశంసించారు. తన రాజకీయ చరిత్రలో ఎన్నడూ ఇలాంటి ప్రజా తీర్పు చూడలేదన్నారు. అసెంబ్లీ సమావేశాలు అనంతరం మండలాల వారీగా సమావేశాలు నిర్వహించి సమస్యలు తీసుకొని పరిష్కారాలు చేస్తామన్నారు. ముఖ్యంగా జల జీవన్ మిషన్ పథకం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు. నియోజక వర్గంలో ప్రాజెక్టులు దశల వారీగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఓ పింఛన్‌దారుడుకు, డీఎస్సీ రాయబోయే నిరుద్యోగికి ఎమ్మెల్యే బంగారు మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాదరావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మాజీ వీసీ ముర్రు ముత్యాలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు సూర్యానారాయణ, పోతల పాత్రునాయుడు, దేవరాపల్లి, కాశీపురం సర్పంచ్‌లు సబ్బవరపు పెంటమ్మ, ఆదిరెడ్డి వరలక్ష్మి, చరకాన సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజును కలిసిన పార్టీ నేతలు



ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతున్న తాతయ్యబాబు, నాగజగదీశ్ తదితరులు

చోడవరం, జూన్ 14 : ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజును శుక్రవారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, మాజీ అధ్యక్షుడు బుద్ధా నాగజగదీశ్ కలిసి అభినందనలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజును జిల్లా వ్యవసాయాధికారి బి. మోహనరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట స్థానిక ఏవో పావని, వ్యవసాయ విస్తరణాధికారి కిరణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దుపై హర్షం

» ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం



ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న చింతకాయల విజయ్, న్యాయవాదులు

నర్సీపట్నం, జూన్ 14 : ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు చేస్తూ చంద్రబాబు రెండో సంతకం చేయడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చట్టం రద్దు చేసినందుకు కృతజ్ఞతగా శుక్రవారం నర్సీపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ మిని స్టేడియంలోని ఆయన విగ్రహానికి క్షీరాభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అజయ్ మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ భూములు దోచేయాలని చట్టం తీసుకొని వచ్చిందని ఆరోపించారు. మొదట్లో ఈ చట్టంపై ఏ రాజకీయ పార్టీకి అవగాహన లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఉద్యమం చేసి ప్రజల్లో చైతన్యం రావడానికి కారకులయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావాడ సత్యనారాయణ, కార్యదర్శి లోకా లోవరాజు, సీనియర్ న్యాయవాదులు పొక్కునూరినర్సింహం, కామిరెడ్డి సత్యనారాయణ, గంగాధర ప్రభు, పొక్కునూరి నాగేశ్వరరావు, చింతల ప్రకాశ్, అనిమిరెడ్డి గోవిందరావు పాల్గొన్నారు.

రక్తదానానికి ముందుకు రావాలి

» ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలవేణిదేవి



ఏరియా ఆస్పత్రి బ్లడ్ సెంటర్‌లో రక్తదాన శిబిరంలో డాక్టర్ నీలవేణిదేవి

నర్సీపట్నం, జూన్ 14 : రక్తదానం చేయడం వలన అత్యవసర సమయంలో రోగి ప్రాణాలు కాపాడ వచ్చునని ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలవేణిదేవి అన్నారు. రక్తదాతల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏరియా ఆస్పత్రిలోని బ్లడ్ సెంటర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తం దానం చేయడానికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 46 సార్లు రక్తదానం చేసిన ఊడా సూర్యారావు, వీఎన్ఎస్ బ్లడ్ సర్వీసు వాట్సాప్ గ్రూప్ ఎడ్మిన్ వీరమాచినేని సందీప్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఐదు సంతకాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం'



సమావేశంలో మాట్లాడుతున్న రామునాయుడు, పాల్గొన్న టీడీపీ నేతలు

మాకవరపాలెం, జూన్ 14 : టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొట్టమొదటి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఐదు సంతకాలతో గ్రామాల్లో పండుగ వాతవరణం నెలకొందని పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు అల్లు రామునాయుడు అన్నారు. శుక్రవారం తామ రం ప్రభాకర్‌రాజు ఇంటివద్ద కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ ఒకటిన పింఛన్ ఏడు వేలు పంపిణీ జరుగుతుందన్నారు. అదే రోజు గ్రామాల్లో సంబరాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గోవింద, ఉపాధ్యక్షుడు చిరంజీవి, టీడీపీ సీనియర్ నాయకులు గిరి తదితరులు పాల్గొన్నారు.



నర్సీపట్నం : ఈదురు గాలులకు కారుపై పడిన చెట్టు



నర్సీపట్నం : వెంకునాయుపేట స్కూలు రోడ్డులో డ్రైనేజీ నీరు



గొలుగొండ : గురుకుల కళాశాల వద్ద పిడుగుపాటుకు చెలరేగిన మంటలు



మాకవరపాలెం : దుంగలవానిపాలెం సెంటరులో విరిగిపడిన వృక్షం, స్తంభాలు

గాలి వాన బీభత్సం

» ఈదురు గాలులతో వర్షం » నేల కూలిన వృక్షాలు, విద్యుత్ స్తంభాలు



రోలుగుంటలో కురుస్తున్న వర్షం

నర్సీపట్నం, జూన్ 14 : నర్సీపట్నంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. శుక్రవారం మధ్యాహ్నం 4 గంటలకు ఉరుములు, మెరుపులతో వర్షం మొదలైంది. సుమారు గంటన్నర సేపు భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులకు రామారావుపేటలోని యూనియన్ బ్యాంకు రోడ్డులో కారు పై చెట్టుపడి వెనక భాగం ధ్వంసమైంది. మునిసిపాలిటీలో లోతట్టు ప్రాంతాలు జమయం అయ్యాయి. వెంకునాయుడుపేట స్కూల్ రోడ్డులో డ్రైనేజీ నీరు రోడ్డు మీద పారడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడ్డారు.

చోడవరంలో..

మండలంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయంత్రం 3 గంటల నుంచి సుమారు గంటపాటు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం దంచికొట్టింది. తీవ్రమైన ఎండ ఉక్కపోతతో అల్లాడుతున్న జనంకు ఈ భారీ వర్షం ఊరట ఇచ్చినట్టయింది. భారీ వర్షంతో వాతావరణం పూర్తిగా చల్లబడింది. భారీ వర్షంతో పాటు పలు చోట్ల ఈదురుగాలులకు చెట్ల కొమ్మలు విరిగిపడడంతో పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

మాకవరపాలెంలో..

మాకవరపాలెంలో శుక్రవారం ఉదయం ఎండ దెబ్బకు జనం విలవిలలాడారు. అయితే మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతలో ఆకాశం మబ్బులు కమ్మి ఒక్కసారిగా వాతవరణంలో మార్పులు వచ్చి ఈదురు గాలులు వీచాయి. దీంతో దుంగలవానిపాలెం సెంటరు వద్ద భారీ వృక్షం, విద్యుత్ స్తంభం విరిగిపడింది. అనంతరం ఒక మోస్తారు వర్ష పడింది. అయితే మండలంలో చాలాచోట్ల గాలికి చెట్లు పడిపోగా, పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలు తెగిపడడంతో సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

మాడుగులలో..

మాడుగుల కేంద్రంతో పాటు మండలంలో శుక్రవారం సాయంత్రం భారీ ఉరుములు మెరుపులతో ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండతీవ్రత అధికంగా ఉండటంతో నానా అవస్థలు ఎడిన ప్రజలు సాయంత్రం కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడి ఉపశమనం పొందారు. వర్షంతో పాటు వీచిన గాలులకు మాడుగుల మోదకొండమ్మ ఆలయ మార్గంలో అక్కడక్కడ చెట్టుకొమ్మలు విరిగిపడటంతో జాతరకు ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలు నేలకొరిగాయి.

మండలంలో మోస్తరు వర్షం..

మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం మోస్తరు వర్షం పడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఎండతీవ్రత కొనసాగింది. ఆ తర్వాత ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చి ఆకాశమంతా మేఘావృతమై తేలిక పాటి జల్లులు ఆరంభమయ్యాయి. క్రమేపి వర్షం జోరందుకుని మోస్తరు వర్షం కురిసింది. జూన్ నెల వచ్చినా ఎండతీవ్రత, ఉక్కపోత తగ్గక మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం కురిసిన వర్షానికి వాతావరణం చల్లబడటంతో మండల ప్రజలు ఉపశమనం పొందారు.



గొలుగొండ : నేల కొరిగిన ట్రాన్స్‌ఫార్మర్



చీడికాడలో జోరుగా కురుస్తున్న వర్షం

అనుకూల వాతావరణం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గొలుగొండలో..

మండలంలో పలుగ్రామాల్లో ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షం పడింది. జోగంపేట, గొలుగొండ, పాతలమ్మంపేట, పాకలపాడు, ఏటిగైరంపేట, చీడిగుమ్మల, పప్పుశెట్టిపాలెం గ్రామాల్లో ఉరుములతో కూడిన వర్షం పడింది. దీంతో ఈదురు గాలులకు కొమిర గ్రామపంచాయతీ శివారు కోతుల పాలెం వద్ద రోడ్డుకు అడ్డంగా చెట్టు పడింది. అలాగే దిమ్మ కూలడంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కింద పడిపోయింది. గొలుగొండ గురుకుల కళాశాల వద్ద తాటిచెట్టుపై పిడుగు పడడంతో మంటలు చెలరేగాయి. దీంతో పలుగ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రాత్రి ఎనిమిది గంటలకు విద్యుత్ సరఫరాను పునరిద్ధరించారు.

చీడికాడలో..

మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తాయని ప్రజలు అనుకుంటూ ఉన్నారు. అయితే శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ తీవ్రంగా ఎండ కాయడంతో ప్రజలు ఉక్కపోతతో ఇబ్బంది పడ్డారు. మధ్యాహ్నం భారీ వర్షం కురవడంతో ఊరట చెందారు. దీంతో చీడికాడ, శిరిజాం తదితర గ్రామాల్లో పొలాల్లో భారీగా వర్షపునీరు చేరింది. వర్షాలు పడడంతో ఉపశమనం కలిగిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

ఎస్సీ హాస్టల్‌కు వసతి సమస్య

» గదిలో పాఠ్య పుస్తకాలు » తాము సమాచారం అందించే వరకూ హాస్టల్‌కు రావద్దంటూ విద్యార్థులకు మెసెజ్‌లు

గొలుగొండ, జూన్ 14 : మండలంలోని జోగంపేటలో గల బాలుర ఎస్సీ వసతి గృహ విద్యార్థులకు వసతి సమస్య ఏర్పడింది. గత ఏడాది ఫిబ్రవరి 4న గొలుగొండ మండలం జోగంపేటలో గల ఎస్సీ బాలుర వసతిగృహంలో పాత మల్లంపేట గ్రామపంచాయతీ శివారు బుడ్డపాడు గ్రామానికి చెందిన విద్యార్థి దావీద్‌రాజ్ (12) విద్యుదాఘాతంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. హాస్టల్ గదుల్లో విద్యుత్ వైరింగ్ అస్తవ్యస్తంగా ఉండడంతో పరిస్థితి ప్రమాదకరమని ఉన్నతాధికారులు గుర్తించారు. అనంతరం గత ఏడాదిలో ఎస్సీ వసతి గృహం పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలో తాత్కాలికంగా వసతి ఏర్పాటు చేశారు. అయితే ఈ గదుల్లో మండలంలో పాఠశాలలకు సంబంధించిన పాఠ్య పుస్తకాలు, ఇతర సామగ్రి ఏర్పాటు చేశారు.

ఈ నేపథ్యంలో గురువారం పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. ఫలితంగా హాస్టల్ విద్యార్థులకు వసతి సమస్య ఎదురైంది. దీంతో వార్డెన్ సమాచారం అందించే వరకూ రావదంటూ విద్యార్థులకు ఫోన్‌లో సమాచారం అందించారు. అయినప్పటికీ హాస్టల్ సిబ్బంది నేటికీ హాస్టల్ సౌకర్యం ఏర్పాటు చేయలేని పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

మండలంలోని జోగంపేట గ్రామంలో ఎస్సీ హాస్టల్‌లో గత ఏడాది సుమారు వందమంది



హాస్టల్‌కు ఏర్పాటు చేసిన భవనం



హాస్టల్‌కు ఏర్పాటు చేసిన గదిలో పాఠ్యపుస్తకాలు

విద్యార్థులు వసతిగృహంలో ఉండేవారు. ఈ ఏడాది పదోతరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు మినహా సుమారు 67 మంది విద్యార్థులు హాస్టల్లో ఉంటారు. అయితే ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన గదుల్లో మండల పాఠశాలలకు సంబంధించిన మెటీరియల్ ఉండడంతో హాస్టల్ సిబ్బంది హాస్టల్ నిర్వాహణకు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

అధికారులు ఆదేశిస్తే ఖాళీ చేస్తాం : ఎంఈవో

ఈ విషయాన్ని ఇన్‌చార్జి ఎంఈవో సత్యనారాయణ వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారులు ఆదేశిస్తే మెటీరియల్ ఖాళీ చేసి వసతి గృహానికి అందిస్తామని తెలిపారు.

ఏఎస్‌డబ్ల్యూ శ్యామలను అడగ్గా.. హాస్టల్ జోగంపేటలోనే కొనసాగిస్తామని చెప్పారు. పాత భవనంలో విద్యుత్ వైరింగ్ పనులు మరమ్మతులకు నిధులు మంజూరుకు ఉన్నతాధికారులకు నివేదిక అందించామని తెలిపారు.

17న రమ్మన్నాం : వార్డెన్

ఇన్‌చార్జి వార్డెన్ గోవింద్‌ను సంప్రదించగా వచ్చే సోమవారం వరకూ విద్యార్థులు హాస్టల్‌కు రావద్దని ఫోన్‌లో సమాచారం అందించినట్లు చెప్పారు. ప్రస్తుతం హాస్టల్ గదుల్లో పాఠ్యపుస్తకాలు ఉండడంతో ఖాళీగా లేవని తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం అందించామని తెలిపారు.

సంక్షిప్తంగా..

19న మండల సమావేశం

గొలుగొండ, జూన్ 14 : మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 19న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రత్నకుమారి శుక్రవారం తెలిపారు. మండల పరిషత్ సమావేశం మందిరంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, మండల, గ్రామస్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ రక్తదాన దినోత్సవం

చోడవరం, జూన్ 14 : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ రక్తదాన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రక్తదానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ పీవోలు బిచ్చమ్మ, డి.మాల్యాద్రి, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలుర వసతిగృహంలో ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం



వార్డెన్ నాగభూషణం

కె.కోటపాడు, జూన్ 14 : మండల కేంద్రంలో బీసీ బాలుర వసతిగృహంలో 76 సీట్లు ఖాళీగా ఉన్నాయని వార్డెన్ సూరిశెట్టి నాగభూషణం తెలిపారు. మూడో తరగతి నుంచి పదో తరగతి చదివే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈబీసీ విద్యార్థులు ఎవరైనా దరఖాస్తు చేయవచ్చ న్నారు. అవసరమైన పత్రాలు తల్లిదండ్రులు, విద్యార్థి ఆధార్ కార్డులు, తెల్లరేష న్ కార్డు, బ్యాంకు బుక్ మొదటి పేజీ నకలు కాపీలతో పాటు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు సమర్పించాల్సి ఉంటుందన్నారు.

20న అప్పికొండమ్మ జాతర



కృష్ణాదేవిపేట, జూన్ 14 : గొలుగొండ మండలం ఏఎల్‌పురం కనకదుర్గ అమ్మవారి గుడి పక్కన వెలిసిన గ్రామదేవత అప్పికొండమ్మ పండగను ఈనెల 20న గురువారం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. గ్రామంలో విద్యుత్ అలంకరణతో పాటు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఏటా ఈ ఆలయం వద్ద జరిగే పండుగకు కొయ్యూరు, గొలుగొండ, నాతవరం, నర్సీపట్నం తదితర మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఆలయం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

» డీపీవో శిరీషరాణి

రావికమతం, జూన్ 14 : గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వద్దని, ఎక్కడైనా అపరిశుభ్రత కనిపిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా పంచాయతీ అధికారి శిరీషరాణి పేర్కొన్నారు. శ్రుకవారం ఆమె రావికమతం, కొత్తకోట గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణ తీరును పరిశీలించారు. కొత్తకోట పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న డ్రైనేజీ మూసుకుపోయి మురుగు నీరంతా తమ ఇంట్లోకి వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామంటూ కొల్లూరి వెంకటరత్నం ఫిర్యాదు చేశారు. దీంతో డీపీవో నేరుగా పరిశీలించారు. ఈ కాలువ ఆర్ అండ్ బీ పరిధిలో ఉన్నందునే చర్యలు తీసుకోలేకపోయామని సర్పంచ్ కన లోవరాజు వివరించారు. ఈ సమస్య వెంటనే పరిష్కరించాలని కార్యదర్శి కృష్ణమోహన్‌ను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలన్నారు. అనంతరం రావికమతంలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో పారిశుధ్య పరిస్థితిని పరిశీలిస్తున్న డీపీవో శిరీషరాణి

సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీలు

మలేరియా మాసోత్సవాల సందర్భంగా గ్రామాల్లో వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రచారం



రావికమతంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

రావికమతం, జూన్ 14 : మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా చీమలపాడు పంచాయతీ శివారు కుంజుర్తి గిరిజన గ్రామంలో శుక్రవారం కొత్తకోటలో వైద్య అధికారులు, సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మోహిణి సురేఖ మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా ప్రబలే ప్రమాదం ఉందన్నారు. అవగాహనతో మెలగితే ఈ వ్యాధులను నియంత్రించవచ్చన్నారు. ముఖ్యంగా నివాస ప్రాంతాల్లో వర్షపు నీరు, మురుగు నీరు ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే దోమ కాటు బారిన పడకుండా దోమ తెరలు వినియోగించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని కోరారు. దోమకాటు వల్లే ఈ వ్యాధులు సోకుతాయని తెలిపారు. కాచి చల్లారిన వేడి నీటినే తీసుకోవడం మంచిదన్నారు. జ్వర లక్షణాలు ఉన్నప్పుడు సమీప ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పాతాళ రామారావు, హెచ్ఎస్ రమణ, ఎంఎల్‌హెచ్‌పీ జోషిని, ఎంపీఎస్ నాయుడు, ఏఎన్ఎం ఉషా తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడులో..

కె.కోటపాడు మండలం మర్రివలసలో లంకెవన్నెపాలెం వైద్యాధికారి డాక్టర్ శైలజా సురేష్‌కుమార్ సమక్షంలో శుక్రవారం మలేరియా మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేడి చేసి చల్లార్చి నీరు వాడాలన్నారు. దోమల నివారణ, దోమ తెరల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



కె.కోటపాడులో అవగాహన ర్యాలీ

సాగునీటి కాలువల్లో పూడిక తొలగింపు

చీడికాడ, జూన్ 14 : సాగునీటి కాలువల్లో చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నామని ఉపాధి ఏపీవో సియ్యాద్రి నాగరాజు తెలిపారు. మండలంలో మంచాలలో హైలెవెల్ కాలువల్లో ఉపాధి కూలీలు శుక్రవారం చెత్తను తీస్తున్నారు. ఈ పనులను పరిశీలించిన ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో కోనాం జలాశయం పరిధిలో ఉన్న అన్ని కాలువల్లో షిల్టు తొలగింపునకు చర్యలు చేపడు తున్నామని ఆయన తెలిపారు. ఆయనతో పాటు ఉపాధి హామీ పథకం మేట్లు తదితరులు పాల్గొన్నారు.



పూడిక తీస్తున్న ఉపాధి కూలీలు

విద్యుదాఘాతంతో వృద్ధురాలి మృతి



నర్సీపట్నం, జూన్ 14 : నర్సీపట్నం పీనారి పాలెంలో విద్యుదాఘాతంతో వృద్ధురాలు మృతి చెందింది. శుక్రవారం రెడ్డి చిన్నమ్మ(70) స్నానం చేసేందుకు సిల్వర్ పాత్రలో నీరు పోసి కరెంటు హీటర్‌ని ఉంచి కరెంట్ స్విచ్ ఆన్ చేసింది. అనంతరం నీటిని తాకడంతో విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ ఎస్సై సుధాకరావు తెలిపారు.

క్రైం... crime news

యువతి ఆత్మహత్య



మృతి చెందిన రాధమ్మ

కొయ్యూరు, జూన్ 14: చిన్న తనంలోనే తల్లిని, కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో తమ్ముడ్ని, పెంచి పెద్ద చేసిన నాన్నమ్మను కోల్పోయిన బాధను తట్టుకోలేక ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. కొయ్యూరు మండలంలోని మఠం భీమవరం పంచాయతీ బొడ్డుమామిడి గ్రామంలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ అందించిన వివరాలిలా ఉన్నాయి. బొడ్డుమామిడి గ్రామానికి చెందిన కోండ్ల రాధమ్మ (18) ఈ నెల 12న ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ఇది గుర్తించిన స్థానికులు హుటాహుటిన రంపచోడవరం సీహెచ్‌సీకు తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్య సేవలు అందించిన అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో గురువారం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్క వైద్యులు పరీక్షించి అప్పటికే రాధమ్మ మరణించినట్టు ధ్రువీకరించారు. ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న రాధమ్మకు చిన్నతనంలోనే తల్లి మరణించింది. తల్లి మరణానంతరం తండ్రి మరో వివాహం చేసుకుని వేరే చోట ఉంటున్నాడు. దీంతో రాధమ్మ, ఆమె తమ్ముడు కలిసి నాన్నమ్మ పోషణలో పెరిగారు. కొన్ని రోజుల క్రితం తమ్ముడు అనారోగ్యం బారిన పడి చనిపోయాడు. దీంతో నాన్నమ్మతో పాటు రాధమ్మ ఉండేది. గత నెలలో నాన్నమ్మ కూడా మరణించింది. దీంతో రాధమ్మ ఒంటరిగా ఉంటూ నిత్యం మదనపడుతూ ఉండేది. ఈ బాధను తట్టుకోలేని రాధమ్మ ఆత్మహత్యయత్నానికి పాల్పడి వైద్య సేవలు పొందుతూ మృతి చెందింది. స్థానికుల పిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేశారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించిన రాధమ్మకు పోస్టుమార్టం చేయించి మృత దేహాన్ని బంధువులకు అప్పగించినట్టు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



మృతి చెందిన వ్యక్తి

అనకాపల్లి టౌన్, జూన్ 14 : ఇక్కడి రింగురోడ్డులోని లక్ష్మీనారాయణనగర్ జంక్షన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉండడాన్ని స్థానికులు శుక్రవారం గుర్తించారు.. వెంటనే పట్టణ పోలీసులకు సమాచారం అందిచారు. ఎస్ఐ వి.సత్యనారాయణ సిబ్బందితో వెళ్లి మృత దేహాన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు సుమారు 45ఏళ్లు ఉంటుందన్నారు. నీలంరంగు గళ్ల చొక్కా, నీలిరంగు షర్టు ధరించి ఉన్నాడని వివరించారు. ఇంతకు మించి అతని వద్ద మరే ఇతర ఆధారాలు లభించలేదన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించి కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

వాతావరణంలో మార్పులకు అనుగుణంగా పంటల సరళి మారాలి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఏడీఆర్

అనకాపల్లి అగ్రికల్చర్ 14 : వాతావరణంలో వచ్చే మార్పులకు అనుగుణంగా రైతులు పంటల సరళిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని అనకాపల్లి ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ పీవీకే జగన్నాథరావు సూచించారు. ఇక్కడి ఆర్ఏఆర్ఎస్‌లో పంటలపై వాతావరణ ప్రభావం అనే అంశంపై శుక్రవారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. వాతావరణ మార్పులపై వారానికి రెండుసార్లు రైతుల కోసం ప్రత్యేకంగా ఆర్ఏఆర్ఎస్ విడుదల చేస్తున్న సమాచారాన్ని రైతులు అనుసరించాలని సూచించారు. విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సునంద మాట్లాడుతూ వాతావరణంలో వచ్చే మార్పులు పంటలను ఏవిధంగా ప్రభావితం చేస్తాయనే అంశాన్ని వివరించారు. జిల్లా వ్యవసాయాధికారి జి.మోహన్‌రావు, చెరుకు ప్రధాన శాస్త్రవేత్త ఆదిలక్ష్మి, డాక్టర్ వి.గౌరీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పంటలపై వాతావరణ ప్రభావం అనే పుస్తకాన్ని డాక్టర్ జగన్నాథరావు ఆవిష్కరించారు.

విద్యార్థిని కుసుమకు అభినందనలు

పరవాడ, జూన్ 14: రావాడ పంచాయతీ ధర్మారాయుడుపేట హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని కోన కుసుమ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఎంపి కైంది. ఇటీవల ఈ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని కుసుమకు సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, హెచ్ఎం వి.సన్యాసినాయుడు, పూర్వపు హెచ్ఎం ప్రసన్న, ఉపాధ్యాయులు అభినందించారు.

పుస్తకాల పంపిణీ

అనకాపల్లి టౌన్, జూన్ 14: గాంధీనగరం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం పుస్తకాల పంపిణీ చేపట్టారు. జిల్లా విద్యాశాఖ అధికారిణి వెంకటలక్ష్మమ్మ పంపిణీని ప్రారంభించారు. పదో తరగతి విద్యార్థులు మరింత శ్రద్ధతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. హెచ్ఎం డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పల్లాకు కీలక పదవి?

రాష్ట్ర టీడీపీ అధ్యక్షునిగా పేరును పరిశీలిస్తున్నట్టు సమాచారం

అచ్చెన్నాయుడు స్థానంలో నియామకం.. అమరావతి నుంచి పిలుపు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఇటీవల జరిగిన ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుంచి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచిన పల్లా శ్రీనివాసరావుకు పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించనున్నట్టు తెలిసింది. తొలుత ఆయనకు మంత్రి పదవి ఇస్తారని ప్రచారం జరిగింది. అయితే ఆ సామాజిక వర్గంలో వేరే వారిని తీసుకోవడంతో ఆయనకు అవకాశం లభించలేదు. ఈ నేపథ్యంలో పార్టీ పగ్గాలు అప్పగించాలని నిర్ణయించినట్టు తెలిసింది. రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా పల్లా శ్రీనివాసరావును నియమించాలని చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.

ప్రస్తుతం రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన కింజరాపు అచ్చెన్నాయుడు ఉన్నారు. ఆయన్ను ఇప్పుడు మంత్రివర్గంలోకి తీసుకొని వ్యవసాయ శాఖ అప్పగించారు. దాంతో పార్టీ బాధ్యతలను బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడికే ఇవ్వాలని అధిష్ఠానం భావించింది. పల్లా శ్రీనివాసరావు గత ఐదేళ్ల విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షునిగా సమర్థంగా పనిచేశారు. అందరినీ కలుపుకొని వెళుతూ, ప్రతిపక్ష పార్టీతో నువ్వా?, నేనా?...అన్నట్టు పోరాడడంతో ఆయన సేవలను అధిష్ఠానం గుర్తించింది. శుక్రవారం పార్టీ కార్యాలయం నుంచి పిలుపు రావడంతో పల్లా విజయవాడ బయలుదేరి వెళ్లారు. రాత్రికి చంద్రబాబునాయుడును కలిసి మాట్లాడే అవకాశం ఉంది.

తెలుగుదేశం కుటుంబం

పల్లా శ్రీనివాసరావు కుటుంబానికి మొదటి నుంచి తెలుగుదేశం పార్టీతో అనుబంధం ఉంది. తండ్రి సింహాచలం కార్మిక సంఘం టీఎన్‌టీయూసీ నాయకుడు. గాజువాక సర్పంచి స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారు. విశాఖ-2 ఎమ్మెల్యేగా 1994-1999 వరకు చేశారు. పల్లా శ్రీనివాస్ ఆ తరువాత రాజకీయాల్లో వచ్చారు. చిరంజీవి ప్రారంభించిన ప్రజారాజ్యం పార్టీలో చేరి 2009లో విశాఖ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2014లో గాజువాక ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో జరిగిన ముక్కోణపు పోటీలో పవన్‌కళ్యాణ్, తిప్పల నాగిరెడ్డిలతో గాజువాక నుంచి తలపడ్డారు. 2024లో మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై పోటీ చేసి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ (95,235 ఓట్లు)తో గెలుపొందారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	128.00
లైవ్ ధర	148.00
విత్ స్కిన్	266.00
స్కిన్ లెస్	276.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

జనరంజక పాలన కూటమి ప్రభుత్వానికే సాధ్యం

- ఎమ్మెల్యే పంచకర్ల, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ వెల్లడి
- చంద్రబాబు తొలి ఐదు సంతకాలపై సంబరాలు
- కూటమి అధినేతల చిత్రపటాలకు క్షీరాభిషేకం



ఒకరికి ఒకరు కేక్ తినిపించుకుంటున్న పంచకర్ల రమేష్, గండి బాబ్జీ

సబ్బవరం, జూన్ 14: రాష్ట్రంలో జనరంజక పాలన కూటమి ప్రభుత్వానికే సాధ్యమని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే, పెందుర్తి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జీ అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఐదు కీలక హామీల అమలు ఫైలుపై సంతకాలు చేయడం పట్ల కూటమి నేతలు శుక్రవారం ఇక్కడి ఎన్టీఆర్ కూడలిలో సంబరాలు జరుపుకున్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా గండి బాబ్జీ మాట్లాడుతూ బాబు, పవన్ చర్చించుకుని తొలుత ముఖ్యమైన మెగా డీఎస్సీ, వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, పింఛన్ల పెంపు, తదితర ఐదు ఫైళ్లపై సంతకాలు చేయడం శుభపరిణామంగా పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఐదేళ్లలో పరిష్కరిస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లే కదా.. కళ్లుమూసుకుంటే గడిచిపోతుందని మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కూటమి పాలనలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చి అన్నివర్గాల మన్ననలు పొందుతామన్నారు. ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ మొదటి రోజే ఐదు హామీలు నెరవేర్చడం చరిత్ర అన్నారు. రైతులను అభద్రతాభావానికి గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి, సబ్బవరం, పరవాడ కూటమి నాయకులు గొర్లి రామునాయుడు, కర్రి నర్సింగరావు, పైల జగన్నాథరావు, భర్నికాన బాబూరావు, ఎం.మహాలక్ష్మినాయుడు, ఇందలి రమణ, వియ్యపు చిన్నా, గండి ముత్యాలనాయుడు, కొటాన అప్పారావు, బంతికోళ్ల పద్మ, శీరం అప్పరాజు, కర్రి కనకరాజు, కోరాడ శ్రీనులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిజమైన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు

- జగన్ ప్రజా వ్యతిరేక విధానాలకు ఓటుతో బుద్ధి
- వైసీపీ పాలనలో శాఖల వారీ అక్రమాలు, భూకబ్జాలపై విచారణ చేపట్టాలి
- మాజీ మంత్రి దాడి వీరభద్రరావు



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి దాడి

అనకాపల్లి టౌన్, జూన్ 14: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రంలో నిజమైన ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. పట్టణంలోని లక్ష్మీనారాయణనగర్‌లోని తన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల ఆస్తులను రాష్ట్ర వ్యాప్తంగా కబ్జా చేయాలనే దురేద్దేశంతో జగన్ ప్రవేశపెట్టిన భూ యాజమాన్య చట్టాన్ని చంద్రబాబు రద్దు చేశారన్నారు. రాష్ట్రంలో ఉన్న తమ ఆస్తులను జగన్ కబ్జా చేస్తారనే భయంతో రాష్ట్ర ప్రజలే కాకుండా ఇతర దేశాల్లో ఉన్న తెలుగువారు కూడా తమ సొంత ఖర్చులతో వచ్చి జగన్‌ను ఓడించడానికి ఓటు వేశారన్నారు. ఈ చట్టం ప్రకారం వైసీపీ నాయకులకు భూ కబ్జాలను చేసే అధికారం ఇచ్చి, సివిల్ కోర్టులకు కూడా అధికారాలను తొలగించారన్నారు. ప్రపంచం మొత్తం మీద కోర్టులకు అధికారాలను తొలగించిన ఏకైక నాయకుడు జగన్ అని ఎద్దేవా చేశారు. ప్రజల పేదరికాన్ని గుర్తించి రూ.మూడు వేల పింఛన్‌ను రూ.నాలుగు వేలకు పెంచుతూ దీనికి ఎన్టీఆర్ భరోసా అనే పేరు పెట్టడం గొప్ప విషయమన్నారు. గత శాసనసభ ఎన్నికల ముందు మెగా డీఎస్సీ పెడతామని హామీ ఇచ్చిన జగన్, డీఎస్సీ పెట్టలేదు సరికదా.. సుమారు 10వేల గ్రామ స్థాయి ప్రాథమిక పాఠశాలలను నిర్లక్ష్యంగా మూసివేశారన్నారు. చంద్రబాబు ఒకేసారి 16,347 ఉపాధ్యాయ ఉద్యోగులను నియమించడానికి మెగా డీఎస్సీ ప్రకటించడం నిరుద్యోగులకు ఒక వరమన్నారు. క్రమంగా పరిపాలన వ్యవహారాలను శాఖల వారీగా సమీక్షించి, గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలను, భూకబ్జాల పై విచారణ జరిపించి సంబంధిత అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా పంచకర్ల జన్మదిన వేడుకలు

- అధికసంఖ్యలో హాజరైన కూటమి శ్రేణులు



జనసేన పార్టీ మండల ఇన్‌చార్జి పంచకర్ల ప్రసాద్‌కు బర్త్ డే కేకు తినిపిస్తున్న మాజీ ఎంపీపీలు జగన్నాథరావు, అప్పలనాయుడు

పరవాడ, జూన్ 14: మండల కేంద్రం పరవాడలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద గురువారం రాత్రి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు అధికసంఖ్యలో హాజరయ్యారు. జనసేన మండల ఇన్‌చార్జి పంచకర్ల ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని బర్త్ డే కేకును కట్ చేశారు. మాజీ ఎంపీపీలు పైలా జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు, సర్పంచ్‌లు సిరపురపు అప్పలనాయుడు, బొద్దపు శ్రీనివాసకాసులు, మోటూరు సన్యాసినాయుడు, ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగిడి రామగోవిందరావు, టీడీపీ మండల అధ్యక్షుడు వియ్యపు చిన్న, మాజీ సర్పంచ్‌లు బొండా తాతారావు, రాయవరపు దేముడు, జనసేన నాయకులు దుల్ల రామునాయుడు, పెద్దిశెట్టి సత్యారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ వేడుకను పురస్కరించుకుని తానాం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు వర్రి పరదేశినాయుడు ఆధ్వర్యంలో భరిణికంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

వరివిత్తనాల పంపిణీలో 'సూపర్లు' పెత్తనం



విత్తనాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి తదితరులు

చీడికాడ, జూన్ 14: ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు సమయంలో చీడికాడ మండలంలో అధికారులు నిబంధనలు పాటిం చలేదనే విమర్శలు వస్తున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో వరివిత్తనాలు తీసుకునేందుకు మహిళ ప్రజాప్రతినిధులతో కాకుండా వారి కుటుంబ సభ్యులు పంపిణీ చేశారు. మండలంలో 13 రైతుభరోసా కేంద్రాలకు వరి విత్తనాలు వచ్చాయి. ఖండివరం రైతుభరోసా కేంద్రం వద్ద శుక్రవారం వరి విత్తనాలను రైతులకు సర్పంచ్ శీరంరెడ్డి లక్ష్మికి బదులుగా ఆమె కుమారుడు ఎఫ్‌వీఎస్ నాయుడు, ఎంపీటీసీ గెంజి స్వాతికి బదులుగా ఆమె భర్త గెంజి బాలాజీతో పాటు టీడీపీ, వైసీపీ నాయకులు మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి, బండారు దయాకర్, సింగంపల్లి పెదనాయుడు, సుంకర కొండబాబుతో పాటు మైనార్టీ ఎంపీటీసీ షేక్ సూర్య నారాయణలు పంపిణీ చేశారు. అధికారులు ప్రొటోకాల్ పాటించకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.వీర్రాజు, వ్యవసాయ సిబ్బంది కె.శ్రీవిద్య పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం పాఠశాలను సందర్శించిన డీఈవో



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న డీఈవో

కొత్తూరు, జూన్ 14: అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా శాఖాధికారిణి వెంకటలక్ష్మమ్మ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా తారక రామాకాలనీలో జరుగుతున్న అరుగదుల నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్రభు త్వం సరఫరా చేసిన పుస్తకాలను పంపిణీ చేశారు. మానిటరింగ్ అధి కారి వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు ఎం. బాపునాయుడు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వారాధి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'పంచకర్ల' కృతజ్ఞత సమావేశం

పరవాడ, జూన్ 14: పెందుర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికైన పంచకర్ల రమేష్‌బాబు శనివారం ఉదయం పది గంటలకు పరవాడలోని పార్టీ కార్యాలయం వద్ద కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు అభిమానులు హాజరు కావాలని రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు కోరారు.

బావిలో పడిపోయిన కణుజు

- రెండు గంటలు శ్రమించి తీసిన అగ్నిమాపక సిబ్బంది



బావి నుంచి కణుజును బయటకు తీస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఎలమంచిలి, జూన్ 14 : మండలంలోని ములకలా పల్లి సమీపంలో గల వ్యవసాయ బావిలో శనివారం ఓ కణుజు ప్రమాదవశాత్తు పడిపోయింది. ఇది గుర్తించిన రైతులు దానిని బయటకు తీసే ప్రయత్నం చేశారు. ఇంతలో కొందరు అగ్నిమాపక శాఖాధికారి రాంబాబుకు సమాచారం అందించారు. సిబ్బందితో ఆయన అక్కడికి చేరుకోవడంతో పాటు అటవీ అధికారి బీవీ రమణకు ఈ విషయాన్ని తెలియజేశారు. చివరకు రెండు గంటల పాటు శ్రమించి దానిని ప్రాణాలతో బయటకు తీశారు. అనంతరం అధికారులు సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో దానిని విడిచిపెట్టారు. ఈ విషయం తెలుసుకున్న పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని వీక్షించారు.

సిమ్, ల్యాండ్‌లైన్ నంబర్లకు చార్జీలు వద్దు

అనకాపల్లి టౌన్, జూన్ 14: కొత్త మొబైల్, ల్యాండ్ లైన్ నంబర్లకు చార్జీలు విధించే ప్రతిపాదనలను టెలికాం నియంత్రణాధికార సంస్థ (ట్రాయ్) విరమించుకోవాలని కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఆర్థిక వనరులుగా ఫోన్ నంబర్ల కేటాయింపును భావించడం తగదన్నారు. ఈ మేరకు ట్రాయ్‌కు పంపిన లేఖను శుక్రవారం ఆయన ప్రసార మాధ్యమాలకు విడుదల చేశారు. గతేడాది డిసెంబరులో పార్లమెంటు ఆమోదించిన టెలికాం చట్టంలో ఉన్న మొబైల్ నంబరుకు చార్జీ వసూలు చేయాలన్న నిబంధనను తొలగించాలని కోరారు.

ఏయూ వీసీపై న్యాయ విచారణ జరపాలి

- గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎం.సురేష్ మీనన్ డిమాండ్

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాదరెడ్డిపై న్యాయ విచారణ జరపాలని కోరుతూ ఏయూ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎం.సురేష్ మీనన్ శుక్రవారం నిరశన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లుగా నిరంకుశ పాలనకు వర్సిటీ నిలయంగా మారిందని విమర్శించారు. అడ్డగోలు వ్యవహారాలతో ఏయూను భ్రష్టు పట్టించిన ప్రసాదరెడ్డి తీసుకున్న నిర్ణయాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఏయూలో రద్దు చేసిన 28 సబ్జెక్టులను వెంటనే పునరుద్ధరించాలని, తొలగించిన గెస్ట్ ఫ్యాకల్టీని తిరిగి తీసుకోవాలన్నారు. నోటిఫికేషన్ లేకుండా నియమించిన అనుబంధ, ఇతర ప్రొఫెసర్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. తొలగించిన అసిస్టెంట్ ప్రొఫెసర్లను విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఆయనకు మద్దతుగా డాక్టర్ అర్జున్, చింతాడ శ్రీను, డాక్టర్ సూరి, డాక్టర్ రాము దీక్షలో పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుపై న్యాయవాదుల హర్షం



ఎల్‌టీ యాక్ట్ రద్దుపై హర్షం వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

చోడవరం, జూన్ 14: ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దు చేస్తూ సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ స్థానిక బార్ అసోసియేషన్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చారిత్రక నిర్ణయంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొర్లె కృష్ణవేణి పేర్కొన్నారు. ఈ చట్టం వల్ల కలిగే దుష్ఫలితాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన న్యాయవాదుల పోరాటానికి చట్టం రద్దుతో తగిన ఫలితం లభించినట్టయిందన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు అల్లు గిరిధర్, గూనూరు లక్ష్మీనారాయణ, కొల్లి శ్రీనివాస్, చీపురుపల్లి సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలకు షోకాజ్ నోటీసులు

నర్సీపట్నం, జూన్ 14: ప్రైవేటు పాఠశాలలలో అధిక ఫీజులు వసూలు చేయడం, పుస్తకాలు, యూనిఫామ్‌లు, బూట్లు విక్రయిస్తున్నారంటూ ఫిర్యాదులు అందడంతో ఎంఈవో-1 తలుపులు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం పట్టణంలో ఐదు ప్రైవేటు పాఠశాలలో ఆయన తనిఖీ చేశారు. ప్రైవేటు పాఠశాలలలోని పుస్తకాల గోదాములను పరిశీలించారు. యాజమాన్యాలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పుస్తకాలు, యూనిఫామ్‌లు, బూట్లు, ఇతర స్టేషనరీ సామాగ్రి పాఠశాల ఆవరణలో విక్రయించ కూడదని యాజమాన్యాలకు హెచ్చరించారు. పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'ఆర్‌టీఐతో వినియోగదారుల సమస్యలు పరిష్కారం'



విద్యార్థికి ఉపకార వేతనం అందిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, జూన్ 14: సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) ద్వారా వినియోగదారులు తమ హక్కులను పరిరక్షించుకోవచ్చునని ఆర్‌టీఐ చట్టం రిసోర్స్‌పర్సన్ కాండ్రేగుల వెంకటరమణ అన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇక్కడ ఏర్పాటైన అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రశ్నించేతత్వం పెరిగిన కొద్దీ ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత, జవాబుదారీతనం మరింత పెరుగుతుందన్నారు. అయితే ప్రశ్నించే హక్కు ఉంది కదా- అని బాధ్యతలు విస్మరించరాదన్నారు. ప్రభుత్వ రికార్డులను పరిశీలించుకునే హక్కు ప్రతి పౌరుడికి ఉందన్నారు. కోరుకున్న సమాచారాన్ని సూటిగా, స్పష్టంగా దరఖాస్తుదారులు కోరాలన్నారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వి.వెంకటరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో క్లబ్ కార్యదర్శి బి.అప్పలరాజు, సభ్యులు డి.జగన్నాథరావు, ప్రకాష్‌గుప్తా, పూసర్ల సుధీర్, బి.పద్మరాజు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ జి.సుబ్రం మెమోరియల్ ట్రస్ట్ నుంచి పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేశారు.

'పాడి రైతులకూ బీమా సౌకర్యం'

అచ్యుతాపురం, జూన్ 14: పశువులతో పాటు వాటిని పెంచిన రైతుకు కూడా బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. మండలంలోని గొల్లలపాలెంలో శుక్రవారం జరిగిన పాడి రైతుల అవగాహన సదస్సులో మాట్లాడారు. పాడి రైతు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.రెండు లక్షలు, సహజ మరణానికి రూ.50 వేలు బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. పశువులకు కేవలం రూ.50కే కృత్రిమ గర్భదారణ ఇంజక్షన్‌లు ఇస్తున్నట్టు చెప్పారు. అలాగే అన్ని డెయిరీలు కన్నా పాలుకి అధిక ధర ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాము, సూపర్‌వైజర్ గోవిందు, వెంకట్రావు, మధు, వరలక్ష్మి పాల్గొన్నారు.

'సమాజ శ్రేయస్సుకు పాటుపడదాం'

అచ్యుతాపురం, జూన్ 14: ఇంట్లోనే కులం అని, ఇంటి బయట మనమంతా బంధువులం, హిందువులం అని సమరసత సేవా ఫౌండేషన్ ఖండ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు. మండలంలోని తంతడి, గండివానిపాలెంలలో శుక్రవారం ధర్మప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కులదైవాన్ని పూజించి, గురువులను గౌరవిస్తూ సమాజ శ్రేయస్సుకు అంతా పాటుపడదామన్నారు. ఈ కార్యక్రమంలో చోడపల్లి సత్యం, చెల్లుబోయిన దేవుడు, ఉమ్మిడి గంగమ్మ, చోడపల్లి ధనలక్ష్మి, లోకనాథ్ అప్పా రావు తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుని భార్య ఉమాకు నగదు చెక్కును అందిస్తున్న ఎస్పీ కేవీ మురళీకృష్ణ

అనకాపల్లి రూరల్, జూన్ 14: మునగపాక పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన రామశేషు కుటుంబానికి శుక్రవారం తోటి హోంగార్డులు ఆర్థిక సహాయం అందజేశారు. ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డులు ఒక రోజు వేతనానికి సంబంధించిన రూ.3,84,820ల చెక్కును జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ చేతుల మీదుగా మృతుని భార్య గేదెల ఉమాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ విజయభాస్కర్, ఏవో శారదా తదితరులు పాల్గొన్నారు.

ఘన జీవామృతం తయారీపై అవగాహన



ఘనజీవామృతం తయారీపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కొత్తూరు, జూన్ 14: వెంకుపాలెంలో ఘనజీవామృతం తయారీపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనర్ సిరసపల్లి అప్పలరాజు మాట్లాడుతూ ఘన జీమామృతం వల్ల భూమికి మంచి పోషకాలు అందుతాయన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం, బెల్లం వంటి వాటికి ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మార్కెటింగ్ స్టాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో పండిన ఉత్పత్తులన్నీ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది కొనుగోలు చేస్తారన్నారు. మామూలు ఉత్పత్తుల కంటే పదిశాతం ఎక్కువ రేటుతో రైతులు అమ్ముకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రకమైన వ్యవసాయం వల్ల రైతులతో పాటు ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంతకుముందు సామూహికంగా వెయ్యి కేజీల ఘన జీవామృతం తయారు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది మజ్జి సత్యారావు, మువ్వల అప్పారావు పాల్గొన్నారు.



‘పేట’లో మిన్నంటిన సంబరాలు

పాయకరావుపేట, జూన్ 14 : రాష్ట్ర మంత్రి వంగలపూడి అనితకు అత్యంత ప్రతిష్టాత్మకమైన హోం మంత్రిత్వ శాఖ కేటాయించడం పట్ల పాయకరావుపేటలో కూటమి నాయకులు పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మంత్రులకు శాఖలు ప్రకటించిన వెంటనే శుక్రవారం మధ్యాహ్నం స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద చేరుకొని స్వీట్లు పంచారు. అనంతరం గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్, టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా తోట నగేశ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పాయకరావుపేట నియోజకవర్గానికి తొలిసారిగా మంత్రి పదవి వంగలపూడి అనితకు దక్కిందన్నారు. అంతేకాకుండా ఉమ్మడి విశాఖ జిల్లాకు ప్రప్రథమంగా హోమ్ శాఖ కేటాయించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, పార్టీ నాయకులు యాళ్ల వరహాలబాబు, బొంది కాశీవిశ్వనాథం, కంకిపాటి వెంకటేశ్వరరావు, దేవవరపు రాజబాబు, పి.పద్దు, వేములపూడి అప్పారావు, దంతులూరి నాగు, కురందాసు శివ, జనసేన నాయకులు ఆచంట దొర, నారపురెడ్డి పద్మ, శివలంక నాగమల్లి తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడిపోయిన కణుజు

ఎలమంచిలి, జూన్ 14 : మండలంలోని ములకలా పల్లి సమీపంలో గల వ్యవసాయ బావిలో శనివారం ఓ కణుజు ప్రమాదవశాత్తు పడిపోయింది. ఇది గుర్తించిన రైతులు దానిని బయటకు తీసే ప్రయత్నం చేశారు. ఇంతలో కొందరు అగ్నిమాపక శాఖాధికారి రాంబాబుకు సమాచారం అందించారు. సిబ్బందితో ఆయన అక్కడికి చేరుకోవడంతో పాటు అటవీ అధికారి బీవీ రమణకు ఈ విషయాన్ని తెలియజేశారు. చివరకు రెండు గంటల పాటు శ్రమించి దానిని ప్రాణాలతో బయటకు తీశారు. అనంతరం అధికారులు సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో దానిని విడిచిపెట్టారు. ఈ విషయం తెలుసుకున్న పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని వీక్షించారు.


ప్రాణాలతో బయటపడిన కణుజు

‘పల్లా’కు కీలక పదవి?

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఇటీవల జరిగిన ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుంచి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచిన పల్లా శ్రీనివాసరావుకు పార్టీ అధిష్ఠానం కీలకబాధ్యతలు అప్పగించనున్నట్టు తెలిసింది. తొలుత ఆయనకు మంత్రి పదవి ఇస్తారని ప్రచారం జరిగింది. ఆ సామాజిక వర్గంలో ఇద్దరిని తీసుకోవడంతో ఆయనకు అవకాశం లభించలేదు. ఈనేపథ్యంలో పార్టీ పగ్గాలు అప్పగించాలని నిర్ణయించినట్టు తెలిసింది. రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా పల్లా శ్రీనివాస రావును నియమించాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.

నేడు ‘పంచకర్ల’ కృతజ్ఞత సమావేశం

పరవాడ, జూన్ 14 : పెందుర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికైన పంచకర్ల రమేష్‌బాబు శనివారం ఉదయం పది గంటలకు పరవాడలోని పార్టీ కార్యాలయం వద్ద కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు అభిమానులు హాజరు కావాలని రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

అనకాపల్లి టౌన్, జూన్ 14 : ఇక్కడి రింగురోడ్డులోని లక్ష్మీనారాయణనగర్ జంక్షన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉండడాన్ని స్థానికులు శుక్రవారం గుర్తించారు. పట్టణ పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ వి.సత్యనారాయణ సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు 45ఏళ్లు ఉంటుందన్నారు. నీలంరంగు గళ్ల చొక్కా, నీలిరంగు షర్టు ధరించి ఉన్నాడన్నారు.





